



# కరపత్రం

SINCE 2014

శనివారం నవంబర్ 15 2024 సంపుటి :0 సంచిక : 37 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


# ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాలి: సీఎం రేవంత్‌రెడ్డి

**ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.**





హైదరాబాద్: ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌సీఈఆర్‌టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

"ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని .. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది

- ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో మేమూ చూస్తాం
- కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



2 లో

## లగచర్ల ఘటనలో అరెస్టు అయిన వారికి పరామర్శ



2 లో

లగచర్ల ఘటనలో అరెస్ట్ అయి పరిగి సబ్ జైల్లో ఉన్న రైతులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గురువారం పరామర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

ఫోన్ ట్యాపింగ్ కేసు లో భారాస నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణకు హాజరయ్యారు.



2 లో

## రేవంత్.. కుట్రలకు ఎవరూ భయపడరు: కేటీఆర్

- 'ఏదో ఒక కేసులో ఇరికించి నన్ను అరెస్టు చేస్తారని ఎప్పుడో తెలుసు' అని భారాస కార్యనిర్వాహక



2 లో



## దేశానికే తెలంగాణ రోల్ మోడల్ కాబోతోంది: భట్టి విక్రమార్క

- అధికారం కోల్పోయినప్పుడల్లా భారాసనేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు.

హైదరాబాద్: అధికారం కోల్పోయినప్పుడల్లా భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. "నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా? ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని. కక్ష పూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా? ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే ఆ పార్టీ దృష్టి పెట్టింది. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం" అని భట్టి విక్రమార్క అన్నారు.

2 లో

# రెండు లారీలు ఢీ........ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్లు

## అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కురవి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శివారు తాట్యా తండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వారిని అతికష్టం మీద బయటకు తీశారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని దవాఖానకు తరలించారు. భూపాలపల్లి జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఇంచర్ల రాజు.. బొగ్గు లోడుతో పాల్వంచకు వెళుతున్నాడు. అదే సమయంలో భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ హైదర్ పాల్వంచలో బొగ్గు లోడును దింపి బూడిదతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కురవి మండలం తాట్యాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీల ముందు భాగమైన క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు అందులో ఇరుక్కుపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వారిని బయటకు తీసేందుకు మూడు గంటలపాటు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వారిని లారీల్లోనుంచి బయటకు తీసుకురావడానికి యత్నించినప్పటీ వీలుకాకపోవడంతో



జేసీబీల సహాయం తీసుకున్నారు. అయినా కష్టంగా మారడంతో వారిని అందులోనే ఉంచి ప్రథమచికిత్స అందించారు. 108 అంబులెన్స్ సిబ్బందితో సెలైన్ ఎక్కించారు. అనంతరం గ్యాస్ కట్టర్లను తెప్పించి క్యాబిన్లను కట్ చేసి వారిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను మహబూబాబాద్? ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఎంజీఎం హాస్పిటల్‌కు, అటునుంచి ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది

మొదటిపేజీ తరువాయి

ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు.

మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్దంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు లో భారాస నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణకు హాజరయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పినట్లు తెలిపారు.

"ఈనెల 9న నాకు నోటీసులు ఇచ్చారు. చిన్న విషయాన్నీ పెద్దగా చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదు. కేసులో ఇద్దరు వ్యక్తుల నంబర్లు కావాలన్నారు. ప్రచార సమయంలో అదనపు ఎస్పీ (సస్పెండెడ్) తిరుపతన్నతో మాట్లాడిన మాట వాస్తవం. మదన్‌రెడ్డి, రాజు నంబర్లు అడిగారు.. నేను బిజీగా ఉండటం వల్ల నా పక్కన ఉన్నవాళ్లు మెసేజ్ పెట్టారు. అంతేకానీ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు. పోలీసులు వాళ్ల దగ్గర ఉన్న ఆధారాలతో నన్ను పిలిచి విచారించారు.. నేను సమాధానం చెప్పాను. విచారణకు ఎప్పుడు పిలిచినా వస్తాను." అని చిరుమర్తి లింగయ్య అన్నారు.

## రేవంత్.. కుట్రలకు ఎవరూ భయపడరు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 'ఏదో ఒక కేసులో ఇరికించి నన్ను అరెస్టు చేస్తారని ఎప్పుడో తెలుసు' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రైతుల గొంతుకైనందుకు అరెస్ట్ చేస్తే గర్వంగా జైలు కెళ్తానన్నారు. 'కుట్రలకు భయపడేవాళ్లు ఎవరూ లేరు.. అరెస్ట్ చేస్కో రేవంత్‌రెడ్డి' అని సవాల్ విసిరారు.

"ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? అల్లుడు, అన్న కోసం.. రైతన్న నోట్లో మట్టికొట్టడం కుట్ర కాదా?9 నెలలుగా రైతుల జీవితాలను రోడ్డున పడేయడం కుట్ర కాదా?మర్లపడ రైతులు ఎదురు తిరిగినందుకు చిత్రహింసలు పెట్టారు." అని కేటీఆర్ ఆరోపించారు.

## లగచర్ల ఘటనలో అరెస్టు అయిన వారికి పరామర్శ

మొదటిపేజీ తరువాయి

వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మరోవైపు లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుం దనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్దంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

## అధికారం కోసం కాంగ్రెస్ నమ్మిన సూత్రం అదే..: ప్రధాని మోదీ

**కాంగ్రెస్ దాని మిత్రపక్షాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మహారాష్ట్రలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.**



ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తాజాగా రాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో అధికార కూటమి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షం కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

అధికారం కోసం కాంగ్రెస్ సమాజాన్ని విభజించే ప్రయత్నం చేస్తోందని ప్రధాని ఆరోపించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు హస్తం పార్టీ విభజనను నమ్ముతోంది. కానీ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుకోవడం లేదు. మొదటి నుంచి కూడా రిజర్వేషన్లకు ఆ పార్టీ వ్యతిరేకం. గతంలో రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తీరుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. వాటిని ఒక్కసారి పరిశీలిస్తే ఆ పార్టీ అసలు ఆలోచన ఏంటో అవగతం అవుతుంది. నాటి నుంచి నేటి వరకు వారిలో ఎలాంటి మార్పు రాలేదు" అని ఆరోపించారు.

ఆర్టికల్ 370 పునరుద్ధరణకు ప్రయత్నం..

"జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు పథకం రచిస్తున్నాయి. ఆ ప్రాంతానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. పాకిస్థాన్ భాష మాట్లాడే కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలకు మహారాష్ట్ర ప్రజలు మద్దతు ఇస్తారా..?ఎప్పటికీ భారత్‌లో కశ్మీర్ భాగమే. మన రాజ్యాంగమే అక్కడ కూడా అమలు అవుతోంది" అని మోదీ అన్నారు. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం.. ఔరంగాబాద్ పేరును ఛత్రపతి శంభాజీనగర్‌గా మార్చిందన్నారు. దీంతో బాల్ ఠాక్రే కోరికను మహాయుతి సర్కారు నెరవేర్చిందని వ్యాఖ్యానించారు.

## 131 క్లాస్ రూమ్‌లు.. 7 ల్యాబ్‌లు.. ఈ ప్రభుత్వ పాఠశాల చూశారా?

**బాలల దినోత్సవం రోజున దిల్లీ నగరంలో అతిపెద్ద ప్రభుత్వ పాఠశాలను సీఎం ఆతిశీ ప్రారంభించారు.**

దిల్లీ: దేశ రాజధాని నగరం దిల్లీ లో ఆప్ సర్కార్ విద్యా రంగానికి ఎంతటి ప్రాధాన్యమిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికే అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకోవడంతో పాటు దేశంలోనూ పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో దిల్లీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అతి పెద్ద పాఠశాలను నిర్మించారు. సరికొత్త హంగులతో సుందర్ నగరిలో ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వ పాఠశాలను దిల్లీ సీఎం ఆతిశీ గురువారం ప్రారంభించారు.

బాలల దినోత్సవం రోజున ఈ అద్భుతమైన ప్రపంచస్థాయి పాఠశాలను విద్యార్థులకు అంకితం చేయడంపై సీఎం ఆతిశీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆమె పాఠశాల ఫొటోలను పోస్టు చేశారు. భూ మాఫియా నుంచి స్వాధీనం చేసుకున్న స్థలంలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మార్గదర్శకత్వంలో రద్దీ ప్రదేశంలో నిర్మించిన ఈ నూతన పాఠశాల 7వేల మందికి పైగా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన ఈ స్కూల్‌లో 131



గదులు, 7 ల్యాబ్‌లు, లైబ్రరీ, లెక్చర్ హాలు, లిఫ్ట్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నట్లు ఆతిశీ వెల్లడించారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలను అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే నిర్మించగలరని దిల్లీ ప్రజలకు తెలుసన్న సీఎం ఆతిశీ.. మరోసారి విద్యా రంగంపై కృషిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఎన్నుకొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కమ్మేసిన పొగమంచు..

### 300లకు పైగా విమాన సర్వీసులు ఆలస్యం

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ లో దట్టమైన పొగమంచు అలముకుంది. వరుసగా రెండోరోజు వాయునాణ్యత సూచీ 400పైబడింది . దాంతో సమీపంలోని దృశ్యాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ ఎఫెక్ట్ విమానాల రాకపోకలపై పడింది. 300లకు పైగా విమాన సర్వీసులు ఆలస్యమయ్యాయని ఫ్లైట్‌రాడార్ 24 సంస్థ వెల్లడించింది. దిల్లీకి రావాల్సిన 115 విమానాలు, అక్కడి నుంచి బయలుదేరాల్సిన 226 సర్వీసులకు అంతరాయం ఏర్పడినట్లు తెలిపింది. ఈ పరిస్థితులపై దిల్లీ ఎయిర్‌పోర్ట్, విమానయాన సంస్థలు ప్రయాణికులను అప్రమత్తం చేశాయి.

ఆ ప్రయాణికుడి వద్ద బాంబులున్నాయ్.. ముంబయి ఎయిర్‌పోర్టుకు బెదిరింపులు

ఈ కాలుష్యంపై దిల్లీ మంత్రి గోపాల్‌రాయ్ స్పందించారు. "ఈ సీజన్‌లో తొలిసారి రెండురోజులుగా వాయు నాణ్యతా సూచీ 400 పైనే నమోదైంది. అక్టోబర్ 14 నుంచి 400 దిగువన ఉన్న ఈ సూచీ ఎందుకు పెరిగిందనే ప్రశ్న అందరి మదిలో ఉంది. పర్వతాల వద్ద మంచుకురుస్తుండటంతో దిల్లీలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వాతావరణ విభాగం నిపుణులు వెల్లడించారు. అందుకే ఉత్తరభారతంలో పొడివాతావరణం నెలకొంది. అలాగే రేపటినుంచి కాలుష్య స్థాయిలు తగ్గడానికి అవకాశముంది. ఆ అంచనాలను దృష్టిపెట్టుకొని ప్రస్తుత వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-3'ని అమలు చేయట్లేదు" అని మంత్రి తెలిపారు. ఈ ప్లాన్ అమల్లోకి వస్తే అత్యవసరం కాని నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం ఉంటుంది. ఐదులోపు తరగతుల విద్యార్థులకు సెలవు ఇస్తారు.



గ్యాస్ చాంబర్‌లోకి వచ్చినట్టుగా..: ప్రియాంక

"కేరళలోని వయనాడ్ నుంచి దిల్లీకి తిరిగివచ్చాను. అక్కడ వాయు నాణ్యత సూచీ 35గా ఉంది. ఇక్కడ మాత్రం గ్యాస్ చాంబర్‌లోకి ప్రవేశించినట్టుగా అనిపిస్తోంది. ఎప్పటికప్పుడు దిల్లీలో కాలుష్యం పెరుగుతూనే ఉంది. పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నవారికి ఇది ఎంతో క్లిష్టమైన పరిస్థితి. పరిశుభ్రమైన గాలి కోసం అంతా కలిసి పార్టీలను దాటి పనిచేయాల్సి ఉంది" అని ప్రియాంకాగాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. మరోపక్క.. దట్టమైన పొగమంచు కారణంగా ఎదురుగా ఉన్న వాహనాలు సరిగా కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. హరియాణాలోని రోహ్‌తక్ సమీపంలో జాతీయరహదారి (ఎన్‌హెచ్9)పై ఎనిమిది వాహనాలు ఢీకొన్నాయి.

## ఆ సోషల్ మీడియా సంస్థను నిషేధించాలని పిల్.. తోసిపుచ్చిన సుప్రీం

ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.

దిల్లీ: ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ .. ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

వాట్సప్‌పై నిషేధం విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కడి హైకోర్టును ఆశ్రయించాడు. ఐటీ నిబంధనలు-2021 పాటించడం లేదని ఆరోపించాడు. యూజర్ వైపు మార్పులు చేసే ఆస్కారం ఉందని, సందేశం మూలాలు కనుక్కోవడం కూడా సాధ్యంకాదని పేర్కొన్నాడు. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరప్‌లో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తోన్న వాట్సప్, భారత్‌లో మాత్రం ఇక్కడి చట్టాలను పాటించేందుకు నిరాకరిస్తోందని చెప్పాడు. అయితే, ఇది తొందరపాటు చర్యగా పేర్కొన్న కేరళ హైకోర్టు.. ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

ఇదే విషయంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన పిటిషనర్.. పౌరుల ప్రాథమిక హక్కులను వాట్సప్ ఉల్లంఘిస్తోందని, జాతీయ ప్రయోజనాలకు ముప్పుగా మారిందని ఆరోపించాడు. సాంకేతికతను

## లాటరీ కింగ్‌పై ఈడీ దాడులు..!

ఇంటర్నెట్‌డెస్క్: లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ ఆస్తులపై గురువారం ఈడీ దాడులు చేపట్టింది. గతంలో అతడిపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లు మూసివేయాలన్న పోలీసు అభ్యర్థనకు దిగువ కోర్టు ఆమోదం తెలిపింది. దీనికి భిన్నంగా మద్రాస్ హైకోర్టు అతడిపై విచారణకు ఈడీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో నేటి ఉదయం చెన్నై సహా పలు ప్రాంతాల్లోని అతడి ఆస్తులపై దాడులు చేపట్టింది. సిక్కిం ప్రభుత్వానికి రూ.900 కోట్ల నష్టం తీసుకొచ్చిన కేసులో గతేడాది చేప్పటిన దాడుల్లో ఈడీ దాదాపు రూ.450 కోట్ల అతని ఆస్తులను అటాచ్ చేసింది. 2019 నుంచి అతడు తమిళనాడులో లాటరీ కింగ్‌గా పాపులర్ అయ్యాడు. ఇటీవల ఎన్నికల బాండ్ల సమాచారం బహిర్గతమైన సమయంలో మార్టిన్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. అతడు 2019-2024 మధ్యలో రూ.1,300 కోట్లు విలువైన బాండ్లను కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు విరాళంగా ఇచ్చినట్లు అప్పట్లో వెల్లడైంది.

మయన్మార్‌లో కూలీగా..

మార్టిన్ వ్యక్తిగత జీవితం గురించి అతితక్కువ సమాచారం మాత్రమే బహిర్గతమైంది. తొలినాళ్లలో మయన్మార్‌లో కూలీగా పనిచేశాడు. 1988లో భారత్‌కు తిరిగి వచ్చి తమిళనాడులో లాటరీ వ్యాపారం మొదలుపెట్టాడు. దానిని కర్ణాటక, కేరళకు విస్తరించాడు. అనంతరం ఈశాన్య భారత్‌కు మకాం మార్చాడు. అక్కడ ప్రభుత్వ లాటరీ స్కీమ్‌లతో వ్యాపారం ప్రారంభించాడు. కొన్నాళ్లకు భూటాన్, నేపాల్‌లో కూడా తన బిజినెస్‌లను మొదలుపెట్టాడు. స్థిరాస్తి, నిర్మాణ, టెక్స్‌టైల్, ఆతిథ్య రంగాల్లోకి అడుగుపెట్టాడు. అతడి నేతృత్వంలోని ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వరల్డ్ లాటరీ అసోసియేషన్‌లో సభ్యత్వం ఉంది. ఇది ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో వంటి వాటిని నిర్వహిస్తుంది. ఈ సంస్థపై వివాదాలు కూడా తక్కువేమీ లేవు. మనీలాండరింగ్ నిరోధక చట్టం ఉల్లంఘనల అనుమానాలతో ఈ కంపెనీపై ఈడీ పలుమార్లు దాడులు చేసింది. ఇక 2011లో కోయంబత్తూర్‌లో మార్టిన్‌పై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. భూ ఆక్రమణలు, మోసం

# సీఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**భువనగిరి (కరపత్రం ప్రతినిధి):-**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు & కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మొదటి విడతగా ఉదయం బొమ్మలరామారం,తుర్కపల్లి,రాజపేట,యాదగిరిగుట్ట,పట్టణం,చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ & కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.రెండవ విడత మధ్యాహ్నం ఆలేరు మండలం,మోటకొండూరు మండల,ఆత్మకూరు,గుండాల మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.తుర్కపల్లి.-39,బొమ్మలరామారం.-52,రాజపేట.-28,యాదగిరిగుట్ట.పట్టణం.-52,ఆలేరు.-24,మోట కొండూరు.-20,గుండాల.-39
ఆత్మకూరు.-34 మొత్తం:288 చెక్కులను పంపిణీ చేశారు.

## గార్డియన్ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్...!



**జమ్మికుంట నవంబర్ 14 కరపత్రం**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితీ ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లలందరూ ఉపాధ్యాయ వేషధారణలో క్లాసులు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, తరగతి గదులలో దేశ భవిష్యత్తు నిర్మించబడుతుందని ఇచ్చే ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని వీలైనంత మేర తోటి వారికి సహకరించాలని ప్రతి ఒక్కరూ ఉత్తమ పౌరులుగా తయారై దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

**జమ్మికుంట నవంబర్ 14 కరపత్రం**



జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జోహార్ లాల్ పుట్టినరోజు సందర్భంగా71వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏడు రంగుల సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. వ్యవసాయ సహకార సంఘాలు దేశంలోని మొత్తం వ్యవసాయ రుణ పంపిణీలో 36శాతం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అవసరమైన వస్తువుల సేకరణ పంపిణీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. రైతులకు వంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సెక్రెటరీ రవీందర్,సొసైటి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు...

## పూల్లూరి స్వప్న పై హైకోర్టులో ఉన్న కేసు కొట్టివేత

**జమ్మికుంట నవంబర్ 14 కరపత్రం**




జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా పుల్లూరి స్వప్న ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నియమించింది. ఇట్టి విషయాన్ని కొందరు హైకోర్టులో పూల్లురి స్వప్న పై తప్పుడు దృవీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు.పూల్లూరి స్వప్న బీసీ మహిళ అని కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వాన్ని వివరణ కోరాగా. తక్షణమే స్పందించిన ప్రభుత్వం మార్కెట్ శాఖ అధికారులను పూర్తి ఆధారాలతో హైకోర్టుకు సమర్పించాలని కోరారు. పుల్లూరి స్వప్న పాఠశాలలో చదివిన సర్టిఫికెట్స్ తో పాటు రెవెన్యూ, అధికారుల ఇచ్చిన ధ్రువీకరణ, పత్రాలు, అలాగే వావిలాలలో మాదిగ రిజర్వేషన్ లో యం.పి.టీ. సి.గా గెలిచిన ఎలక్షన్ అధికారులు ఇచ్చినటువంటి ధ్రువీకరణ పత్రాలు, వ్యవసాయ శాఖ, పట్టా పాస్ బుక్కుల తో పాటు వివిధ రకాల ఒరిజినల్ పత్రాలను హైకోర్టులో అందజేశారు.అందులో ఉన్న పత్రాలను పరిశీలించిన జడ్డి గారు, పుల్లూరి స్వప్న బీసీ మహిళ కాదని , మాదిగ కులస్తురాలుగా ధ్రువీకరణ పత్రాలు ఉండడంతో హైకోర్టు స్వప్నకు అనుకూలంగా కేసును తీర్పునిచ్చారు.తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది.

# చీకటి వార్తల "వెలుగు" రిపోర్టర్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్**

**మేడ్చల్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో ఒక వెంచర్ లో కుంట నాలాను కబ్జా చేసి గోడ నిర్మాణం చేసి పైప్ లు వేసినట్టుగా కిరణ్ అనే వ్యక్తి తన పేరుతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి చెందిన వాట్సప్ గ్రూప్ లో ఒక తప్పుడు ఆరోపణతో ఒక పోస్ట్ పెట్టాడు.**




కోనాయిపల్లి గ్రామ కార్యదర్శికి ఈ కిరణ్ వ్యక్తి చాలాసార్లు ఫోన్ చేశాడని తెలిసింది.కోనాయిపల్లిలో ఒక వెంచర్ లో కుంట నాలాను కబ్జా చేసి పైపులు వేశారని,ఆ కుంట నాలా ను ఆనుకొని ప్రహరీ నిర్మించారని,మీరేం చేస్తున్నారని గ్రామ కార్యదర్శి పై ఒత్తిడి చేసినట్టు మాట్లాడాడని తెలిసింది.మీరెవరు అని కార్యదర్శి అడిగితే, నేను విలేఖరి ని అని ఈ కిరణ్ అనే వ్యక్తి జవాబు ఇచ్చినట్టు తెలిసింది. కోనాయిపల్లిలో రెండు లే ఔట్లు హెచ్ ఎం డి ఎ మరియు రెరా అనుమతులతో వెంచర్ల పని జరుగుతున్నది అన్న విషయం ముందే తెలుసు. ఈ కొత్త ఆరోపణతో గ్రామ కార్యదర్శి తో మళ్ళీ ఒకసారి విచారించడమైనది.ఈ రెండు వెంచర్లు కూడా హెచ్ ఏం డి ఎ కు ఫీజులు చెల్లించి అనుమతులు పొందారని,హెచ్.ఎం.డి.ఎ.గైడ్ లైన్స్ ప్రకారం గ్రామ పంచాయతీ కి రోడ్లు,పార్కుల స్థలాలు గిఫ్ట్ డీడ్ లు చేసారని కార్యదర్శి చెప్పారు. ంరియు గ్రామ పంచాయాతీకి బెట్టర్ మెంట్ చార్జీలు కూడా చెల్లించారని తెలిపారు.విషయం ఏమిటో తెలుసుకోవడానికి కిరణ్ అనే వ్యక్తి కి కాల్ చేస్తే ఫోన్ ఎత్తలేదు.కిరణ్ గత 4 రోజుల నుండి గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్లు చేశాడని, ఈ వెంచర్ల నుండి డబ్బులు దండుకోవడానికి కిరణ్ అనే వ్యక్తి ప్రయత్నించాడని, ఇతను వెలుగు పత్రిక రిపోర్టర్ అని అర్థం అయ్యింది.అతని ప్రయత్నం సాగకపోవడంతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గ్రూప్ లో సంబంధం లేని ఫోటోలతో ఒక మ్యాటర్ పెట్టాడు.మేడ్చల్ మండల ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కు సంబందించిన అనుభవజ్ఞులైన సీనియర్ రిపోర్టర్లు ఎందరో ఉండగా, షామీర్ పేట్ మండల విలేఖరి అయిన కిరణ్ గారు ఎవరి మాటలో విని ఒక తప్పుడు ఆరోపణతో ఇలా సామాజిక భాధ్యతను దుర్వినియోగ పరిచాడు.అంతేకాక పాత్రికేయ విలువలను దుర్వినియోగ పరచిన కిరణ్ గారు ఒక బ్లాక్ మెయిల్ లాగా మారడం బాధాకరం.అతను అనుమానాస్పద ఆరోపణ చెయ్యడం ఎందుకు? ఎవరైనా తప్పు చేస్తే సమాజం దృష్టికి తీసుకురావడం,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చెయ్యడం సరైన పద్దతి,పాత్రికేయ విధి.విలేఖరి అనే పేరుతో తలాతోకలేని విషయంతో,తగు విషయ నిర్ధారణ చెయ్యకుండా వార్త రాయడం నేరం. అతని ఆరోపణ ఎవరి గురించి? ఎందుకు? ప్రభుత్వ అధికారులు ఇలాంటి బ్లాక్ మెయిల్ విలేఖరులపై తగిన చర్యలు తీసుకోవాలని జనం అభిప్రాయం.ఇటువంటి వెంచర్లతో గ్రామం అభివృద్ధి చెందుతుందని,గ్రామ ఆదాయం పెరుగుతుందని స్థానికులు అంటున్నారు. గత సం నుండి కొందరు స్వార్థపరులైన వ్యక్తులు చేసిన ఫిర్యాదుతో రెవెన్యూ,ఇరిగేషన్,హెచ్ఎం,డి.ఎ.పంచాయతీ రాజ్ అధికారులు,విలేఖరులు ఎందరో కోనాయిపల్లిలో ఈ వెంచర్ల పై తప్పుడు ఆరోపణలు అన్నింటిపై తగిన విచారణ చేసారు. ఇప్పుడు ఈ బ్లాక్ మెయిల్ విలేఖరి కిరణ్ పై తగు విచారణ చేసి ప్రభుత్వ అధికారులు,పత్రికా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పర్యటనను విజయవంతం చేయాలి..

- శనిగరం వద్ద ఘన స్వాగతం..
- కరీంనగర్ ఇందిరా భవన్ వరకు పెద్ద ర్యాలీ
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ నవంబర్ 14 కరపత్రం :**

ఈనెల 16వ తేదీ శనివారం రోజున పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ పర్యటనకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ లో ఇందిరా భవన్ లో జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి పిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు మొట్టమొదటిసారి వస్తున్నందున నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. కరీంనగర్ ముఖ ద్వారామైన శనిగరం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతామని, పెద్ద ర్యాలీతో ఇందిరా భవన్ కు చేరుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు.. చేతకాని పాలన......

- కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేసింది శూన్యం..
- ప్రజాపాలన దరఖాస్తులు ...6 గ్యారెంటీలు... 420 హామీలన్నీ అటకెక్కాయి...
- కుల గణన మీద ఉన్న ఆత్రుత పంట కొనుగోలుపై ఎందుకు లేదు...?
- రూ. 500 బోనస్ చెల్లించడానికి ధైర్యం రావడం లేదా..?
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

**కరీంనగర్ నవంబర్ 14 కరపత్రం:**



ఇందిరమ్మ పాలన ప్రజాపాలన అంటే ఏంటో నేటికీ ప్రజలకు అర్థం కావడం లేదని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 11 నెలల గడిచిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేసింది శూన్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బెజ్జంకి మండల సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా వివిధ గ్రామాల్లో పర్యటించి , అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కచ్చితంగా 100 సభ్యులను నూతనంగా చేర్పించి, పార్టీ క్రియాశీలక సభ్యులు కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , సభ్యత్వ నమోదు లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అడ్డుగోలు హామీలు ఇచ్చిందన్నారు., వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీల అమల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చి వాటిని కూడా అటకెక్కించిందన్నారు. గ్యారంటీలు, హామీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరించి వాటిని చెత్తబుట్టలపాలు చేసింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సోయుంటే ముందుగా కులగనన కాదు , రోడ్లపై ఉన్న వరి ధాన్యం కుప్పల గణన చేస్తే బాగుంటుందన్నారు. కులగనన మీద ఉన్న ఆత్రుత , రైతుల పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. రూ. 500 బోనస్ ఇచ్చి వడ్లను కొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి ధైర్యం రావడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బోనస్ అందించి పంటను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలిపాక రాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి రావు ,యువ మోర్చా మండల అధ్యక్షులు తూముల రమేష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాచకొండ శ్రీదర్ రావు, మండల నాయకులు బాల సుదీర్, రావు ,సంగా రవి తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట కులగణన సర్వే ఎందుకు..?

- హిందువుల ఆచార సాంప్రదాయాలు, మనోభావాలు ప్రభుత్వానికి పట్టావా..?
- కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే విరమించుకోవాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

**కరీంనగర్ నవంబర్ 14 కరపత్రం :**



హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం సరికాదని, హిందువుల ఆచారాలు, సాంప్రదాయాలు, మనోభావాలను గౌరవించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి విడుదల చేసిన మెసేజ్ పై జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. హిందువుల పండుగ,పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. అనేకమంది ప్రజలు కార్తీక పౌర్ణమి సందర్భంగా వివిధ దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, అలాంటప్పుడు సర్వే నిర్వహించి ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలను గుర్తించకుండా పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోకుండా సర్వేల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే చేపట్టడానికి అధికారులు జారీ చేసిన ఆదేశాలను విరమించుకొని, సర్వేను పండుగ పూట వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.


కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 15 2024

# పుష్ప.2 భారీ ప్రమోషనల్ ప్లాన్ రెడీ



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. ఈ నేపథ్యంలో భారీ ప్రమోషనల్ ప్లాన్ రెడీ చేశారు. ఈ నెల 17న పాట్నాలోని గాంధీ మైదాన్ సాయంత్రం 5 గంటల నుంచి పుష్ప ది రూల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. మొత్తానికి పుష్పరాజ్ మేనియా ఈ సారి గట్టిగానే ఉండబోతుందని తాజా పోస్టర్ చెప్పకనే చెబుతోంది. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కడపకు వెళ్లనున్న రాంచరణ్ .. కారణమిదే..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లోస్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ప్రమోషనల్ ప్లాన్‌తో ఫుల్ బిజీగా ఉంది గేమ్ ఛేంజర్ టీం. కాగా రాంచరణ్ ప్రఖ్యాతి గాంచిన ఏపీలోని కడప దర్గాను సందర్శించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 18న జరుగనున్న 80వ దర్గా నేషనల్ ముషైరా ఘజల్ ఈవెంట్‌కు రాంచరణ్ ముఖ్యఅతిథిగా హాజరుకాబోతున్నాడు. ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై త్వరలోనే క్లారిటీ రానుందని టాక్. మరోవైపు రాంచరణ్ ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సానతో చేయబోయే ఆర్‌సీ 16 షూటింగ్‌లో జాయిన్ కావాల్సి ఉంది. ఆర్‌సీ 16 మైసూర్ షెడ్యూల్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. గేమ్ ఛేంజర్‌లో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాజోలు సుందరి అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బ్రేకప్ వల్ల డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా : రాశీఖన్నా



కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ వెలుగువెలిగింది పంజాబీ భామ రాశీఖన్నా. 'థాంక్యూ' సినిమా తర్వాత టాలీవుడ్‌లో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం 'తెలుసు కదా' అనే చిత్రంలో నటిస్తున్నది. హిందీలో ఆమె నటించిన 'ది సబర్మతీ రిపోర్ట్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. గుజరాత్ గోద్రా రైలు దహనం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రాశీఖన్నా. గతంలో తాను ప్రేమలో ఉన్నానని, అనుకోని కారణాల వల్ల బ్రేకప్ అయిందని తన విఫల ప్రేమను తలచుకొని భావోద్వేగానికి గురైంది. రాశీఖన్నా మాట్లాడుతూ 'నేను చాలా సున్నిత మనస్కురాలిని. కొన్నేళ్ల క్రిందట ఓ వ్యక్తిని గాఢంగా ప్రేమించాను. కానీ దురదృష్టవశాత్తు మేమిద్దరం విడిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా బాధపడ్డాను. కొన్ని నెలల పాటు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. ఆ తర్వాత ధైర్యాన్ని కూడగట్టుకొని కెరీర్ మీద దృష్టి పెట్టాను. నా శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మద్దతు వల్ల ఆ క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడ్డా' అని చెప్పింది. అ యితే తనతో ప్రేమాయణం నడిపిన వ్యక్తి గురించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు రాశీఖన్నా. దాంతో సదరు వ్యక్తి ఎవరోనని అభిమానులు ఆరా తీస్తున్నారు. రంజన్ చందేల్ దర్శకత్వం వహించిన 'ది సబర్మతీ రిపోర్ట్' ఈ నెల 15న విడుదల కానుంది.

# అమిర్‌ఖాన్‌ను కలవనున్న దిల్‌రాజ్

## - భారీ ప్రాజెక్టుకు ప్లాన్



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు హిందీలో పలు సినిమాలు తెరకెక్కించాడని తెలిసిందే. అంతేకాదు ఇటీవలే బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్‌ను కలిసి ఓ ప్రాజెక్ట్ చేసే విషయమై చర్చించినట్టు వార్తలు తెరపైకి వచ్చాయి. టాలీవుడ్ లీడింగ్ డైరెక్టర్ వంశీపైడిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. కాగా వంశీపైడిపల్లి ఇటీవలే అమీర్ ఖాన్‌కు సినిమా లైన్‌ను వినిపించగా.. ఎక్జయిట్ అయిన అమీర్ ఖాన్ పూర్తి స్క్రిప్ట్‌తో రావాలని సూచించాడట. తాజాగా దీనికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. వంశీపైడిపల్లి స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాడని.. త్వరలోనే దిల్ రాజుతో కలిసి ముంబైలో అమీర్‌ఖాన్‌ను కలువబోతున్నాడని బీటౌన్ సర్కిల్‌తోపాటు టాలీవుడ్‌లో వార్త ఒకటి హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఈ ప్రాజెక్టు ఒకే అయితే మాత్రం దిల్ రాజు హోం బ్యానర్‌లో వంశీపైడిపల్లి- అమీర్ ఖాన్ కాంబోలో రాబోయే భారీ డీల్ అని చెప్పక తప్పదు. మరి ఈ క్రేజీ ప్రాజెక్టుపై రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటన ఏదైనా వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. ఇంతకీ దిల్ రాజు ఎలాంటి సినిమా ప్లాన్ చేశాడోనని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.




# రౌడీ బాయ్.. శ్రీలీలతో భారీ కాంబినేషన్

## వీడి.12తో ప్రేక్షకుల ముందుకు..?

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సినిమా 'వీడి12'. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. 2025 సమ్మర్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ఓ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అందరిని తెగ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే మూవీ టీమ్ అప్డేట్స్‌తో హైప్ క్రియేట్ చేయాలనీ భావిస్తోంది. అయితే ఈ చిత్ర మేకర్స్ చేసిన ప్లాన్‌కి మీ మైండ్ బ్లైండ్ కావాల్సిందే. ఇంతకీ ఈ మూవీ మేకర్స్ ఎం ప్లాన్ చేశారంటే.. ఈ సినిమా టైటిల్ కూడా ఇంకా రివీల్ కాకపోవడంతో మేకర్స్ టైటిల్ టీజర్‌ని విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ టీజర్‌కి గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణని వాయిస్ ఓవర్ ఇచ్చేందుకు సంప్రదించారట మేకర్స్. దీనికి ఆయన కూడా సానుకూలంగా స్పందించారట. దీంతో రౌడీ బాయ్ ప్లస్ గాడ్ ఆఫ్ మాసెస్ కాంబినేషన్‌లో టీజర్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి అంటున్నారు ఫ్యాన్స్. 'మళ్ళీ రావా', 'జెర్సీ' వంటి సినిమాలతో ఫీల్ గుడ్ ఎమోషనల్ సినిమాలు అందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సారి యాక్షన్ జోనర్ లోకి షిఫ్ట్ అయ్యాడు. ఈ సినిమా పోస్టర్ చూస్తేనే తెలిసిపోతుంది. ఇక విజయ్ దేవరకొండ కూడా ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. ఇది మంచి కంబ్యాక్ ఫిల్మ్ కాబోతుందని విశ్లేషకుల మాట. ఈ గ్యాప్‌లో గౌతమ్ మరో చిన్న ప్రాజెక్ట్ తో థియేటర్ల ముందుకి రానున్నాడు. నూతన నటీనటులతో 'మ్యాజిక్' అనే సరికొత్త చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ చివర్లో తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ.. వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందించనుండటం విశేషం.